ఆంధ్రప్రభ
వారాంతపత్రిక
సాహిత్యవిజ్ఞానవేదిక

విశ్వనాథవారితో నా పరిచయం: కొన్ని జ్ఞాపకాలు

శ్రీ గూడూరి నమశ్శివాయ

శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారిని నేను మొట్ట మొదటిసారిగా 1930 ప్రాంతంలో జాబోలు — బందరు బుట్టయ్యపేట సాలలో జరిగిన సభలో చూచాను. అంతకు పూర్వం వారిని గురించి పెద్దలు చెప్పగా విని వుండటే నిజమా, వారి రచనలను కృష్ణా పత్రికలో చదువుతూ వుండేవాడిని. ఆకాలంలో వారు కొడవలి ఆంజనేయులుగారితో కలిసి సత్యాంజనేయులు కవులు అను పేరుతో వ్రాస్తూ వుండే వారు. తరువాత 1931 లో మా ముక్కుం జయ ఫార్మసీ మా స్వగ్రామమైన వడ్డేశ్వరానికి బందరు చేరిన తరువాత కవి మిత్రులైన మా బాబాయి విశ్వేశ్వరగారికోసం అయిన నిత్యమూ మా ఫారసీకి వచ్చి పోతూ వుండేవారు. హృదయం నవనీతం వంటి దైనా చమత్కారంకోసం కొంచెం పెళుసుగా మాట్లాడడం ఆయన స్వభావం. మొట్ట మొదటే సారిగా నన్ను చూచినపుడు "నీకు ముక్కుపోగుంటే ఏపిల్ల పెళ్లిచేసుకుంటుంది" అన్నారు. నాకంటే ముందు పుట్టిన పిల్ల వాడు పోయినందువల్ల, నాకు పుట్టినవుడే లిచ్చుమెత్తి ముక్కు కుట్టంచడం జరిగింది. సత్యనారాయణగారు నాకు ముక్కుపోగున్నదని తరువాత ఆ మొట్టమొదటిసారి పోస్టం చేయడమేగక, తరువాత కూడా కనపడ్డప్పుడల్లా ఏతాతే చేస్తూనే వుండేవారు. నేను విస్మయం, ఆశ్చర్యం, భయంతో నిండిపోయి, నారాయణగారి పిల్లలందే లోకం అనుకునేవాడిని. తమ్ముని పిల్లలని తాను చేసే వరకూ ఎవరికీ తెలిసేది కాదు. వాళ్లు ఎప్పుడూ నీరీయింట్లోనే వుండి చదువుకున్నారు. ఒకరోజున నేనే అడిగాను — "ఏమిటీ విద్యార్థులను?" ఏమి చేస్తాము, వాళ్లకు అంగ్రేజీమాధ్యమన్నా వారుదుసే (ప్రేమాభిమానములు హెచ్చువారూ అంతేకదా. నా తమ్ముడు వేంకటేశ్వర్లు కంటే పిల్లనూదే నాకెక్కువ అభిమానం" అన్నారు. అల్లాగే అల్లునియందు, నేనల్లునియందు, సమానులే యుండేవారు. అవాతిసంబంధే నాకు విశ్వబాధవా రంటే ఎంతో చొరవ, అభిమానం, అభిమానం ఏర్పడ్డాయి. వారికి కూడా నేనంటే అమితమైన వాత్సల్యం. అటువంటివారి పోస్టుమాన్ ఉద్యోగం కలిగి, నేను బజారు వెళ్లడానికి వీలు లేకపోయినా, వారు నాకు కనపడ్డప్పుడు వారు తప్పక నా దగ్గరకు వచ్చి పోతూ వుండేవారు.

1937 వ సంవత్సరంలో నేను రామమోహన ఆయుర్వేద విద్యాలయంలో చదువుకొని వైద్యవారంభం చేశాను. అప్పటికి విశ్వనాథవారు కూడా జిల్లా రంగయ్యపాలెం కళాశాలలో తెలుగు పండితులుగా వచ్చి చేరారు. నూరుంటివుక్కనే అవధాన్లు తాపత్రయపడ్డారు — వీరు ఆంధ్ర సినిమాటు కంపోజర్ ఇంజనీరుగా పని చేస్తూ వుండేవారు — ఒక రాత్రి తెలుగున నినినస్తూ వుంటే, సత్యనారాయణగారుకూడా అక్కడే జనసమీపంలోనున్న చుట్టాలు ఉండు ఏలో కలిసివుండే భాగ్యం నాకు కలిగింది. అరోజుల్లో శిష్టరక్షకుల్ గారు చూడ వచ్చి అగిరోన ఉంటూ ఉండేవారు. సత్యనారాయణగారు రామాయణ కథ వ్రాయడం మొదలెట్టి, పంచిన రోజులు. పుట్టు ధూ స్వధరం రాత్రిళ్లు అగిరి వచ్చి వారు రామాయణ కథ వ్రాయడం చదివి వినిపిస్తూ వుండేవారు.

ఒకనాడాయన రమ్మని కబురు పంపితే వెళ్లినాను. "వస్తుశ్చిత్రయగారూ! నాకు రక్తపుపోటు అని డాక్టరు ... చెప్పారు, ఉప్పు తినవద్దని, కాఫీ త్రాగవద్దని, నలభయిదారు. చేయుమాచి చూడు" అన్నారు. నేను చేయి మాచి, మాకు రక్తపోటు లేదన్నాను. అరోగి కుండవలసిన లక్షణాలు ఏవీ మా ముఖంలో కనిపించడం లేదన్నాను. ఉప్పు కాఫీ మానవక్కరలేదన్నాను. ఈ వాత [illegible] నా వద్దకు వచ్చి వినిపించేవారు.



నారాయణగారి పిల్లలందే లోకం అనుకునేవారు. తమ్ముని పిల్లలని తాను చేసే వరకూ ఎవరికీ తెలిసేది కాదు. వాళ్లు ఎప్పుడూ నీరీయింట్లోనే వుండి చదువుకున్నారు. ఒకరోజున నేనే అడిగాను — "ఏమిటీ విద్యార్థులను?" ఏమి చేస్తాము, వాళ్లకు అంగ్రేజీమాధ్యమన్నా వారుదుసే (ప్రేమాభిమానములు హెచ్చువారూ అంతేకదా. నా తమ్ముడు వేంకటేశ్వర్లు కంటే పిల్లనూదే నాకెక్కువ అభిమానం" అన్నారు. అల్లాగే అల్లునియందు, నేనల్లునియందు, సమానులే యుండేవారు. అవాతిసంబంధే నాకు విశ్వబాధవా రంటే ఎంతో చొరవ, అభిమానం, అభిమానం ఏర్పడ్డాయి. వారికి కూడా నేనంటే అమితమైన వాత్సల్యం. అటువంటివారి పోస్టుమాన్ ఉద్యోగం కలిగి, నేను బజారు వెళ్లడానికి వీలు లేకపోయినా, వారు నాకు తప్పక నా దగ్గరకు వచ్చి పోతూ వుండేవారు.

1937 వ సంవత్సరంలో నేను రామమోహన ఆయుర్వేద విద్యాలయంలో చదువుకొని వైద్యవారంభం చేశాను. అప్పటికి విశ్వనాథవారు రంగయ్యపాలెం కళాశాలలో తెలుగు పండితులుగా వచ్చి చేరారు. నూరుంటివుక్కనే అవధాన్లు తాపత్రయపడ్డారు — వీరు ఆంధ్ర సినిమాటు కంపోజర్ ఇంజనీరుగా పని చేస్తూ వుండేవారు — ఒక రాత్రి తెలుగున నినినస్తూ వుంటే, సత్యనారాయణగారుకూడా అక్కడే జనసమీపంలోనున్న చుట్టాలు ఉండు ఏలో కలిసివుండే భాగ్యం నాకు కలిగింది. అరోజుల్లో శిష్టరక్షకుల్ గారు చూడ వచ్చి అగిరోన ఉంటూ ఉండేవారు. సత్యనారాయణగారు రామాయణ కథ వ్రాయడం మొదలెట్టి, పంచిన రోజులు. పుట్టు ధూ స్వధరం రాత్రిళ్లు అగిరి వచ్చి వారు రామాయణ కథ వ్రాయడం చదివి వినిపిస్తూ వుండేవారు.

ఒకనాడాయన రమ్మని కబురు పంపితే వెళ్లినాను. "వస్తుశ్చిత్రయగారూ! నాకు రక్తపుపోటు అని డాక్టరు ... చెప్పారు, ఉప్పు తినవద్దని, కాఫీ త్రాగవద్దని, నలభయిదారు. చేయుమాచి చూడు" అన్నారు. నేను చేయి మాచి, మాకు రక్తపోటు లేదన్నాను. అరోగి కుండవలసిన లక్షణాలు ఏవీ మా ముఖంలో కనిపించడం లేదన్నాను. ఉప్పు కాఫీ మానవక్కరలేదన్నాను. ఈ వాత [illegible] నా వద్దకు వచ్చి వినిపించేవారు.

నత్యనారాయణ గారికి బంధు ప్రీతికలదు. మిత్రులయిందాదరాభిమానములు కొంచెం హెచ్చు స్థాయిలో వుంటాయి. నావద్దకు ఎంతమంది మిత్రులు వచ్చేవారు. లేదా స్వయంగా వెంటబెట్టుకుని వచ్చేవారు. వీరు ఫలానా వారని పరిచయం చేసి, వీరు నుస్తీగా వుంటున్నారు, చూచి మందివ్వండి. మందుకు మాత్రమే బిల్లు చేయుండి. అది నాకాలంలోనే ఖర్చు వ్రాయుండి. నేనే చెల్లు ఇస్తాను అని చెప్పే వారు. ఆ బిల్లులన్నీ వారే భరించే వారు, ఒక ఎంద రూపాయల నోట్లైనా చేతి కివ్వడానికి కష్టమనిపించేది కాదు.

శ్రీ చెళ్ళపిళ్ళ వేంకట శాస్త్రిగారి విద్యవంశానికి చెందిన శ్రీ సింగరి లక్ష్మీకాంతలింగారు శ్రీ కాటూరి వేంకటేశ్వరరావు గారు, శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారు — ఈ కవి త్రయమను అంటే నాకు అమిత గౌరవం, అభిమానము, భయమూ కూడాను. ఈ ముప్పురితోకూడా నేను చాలా సన్నిహితంగా మెలిగాను. శ్రీ లక్ష్మీకాంతంగారు నా బాల్యంలో మేము వడ్లమన్నాడులో ఉన్న కాలంలోనే మా ఇంటికి వస్తూ పోతూవుండేవారు.

"నూరి సింగరి కన్న కాటూరి కన్న విశ్వనాథునికన్న నిర్వేద కీర్తి నిడెడి "శిష్యులు" వారు నాకు అన్నారు. చెళ్ళపిళ్ళవార శ్రీపాదవారితో చెర్లాటలాడుతూ. చెళ్ళపిళ్ళవారు తమ చరమ జీవితాన్ని బెజవాడలో గడిపిన హేతువువల్ల వారితో చాలా సన్నిహితంగా మెలిగేభాగ్యంకూడా నాకు కలిగింది. శ్రీ సత్యనారాయణ గారు తన శ్రీమద్రామాయణ కల్పవృక్షం — బాల కాండను చెళ్ళపిళ్ళవారికి రోజూ చదివి వినిపిస్తూన్నారని తెలిసి నేనూ మా బాబాయి, నా బావమరిది పల్లూరి శంకరశాస్త్రి రోజూ వెళ్ళి వింటూవచ్చాము. అప్పటికే బాలకాండ ఇంకా అచ్చులోకి రాలేదు.

చెళ్ళపిళ్ళవారికి మొత్తమంతా చదివి వినిపించారు. ఒకవాడు చదవడం పూర్తి అయిపోయింది. ఆవాడు శాస్త్రుల గారి శిష్యుడు శ్రీ వోలేటి సూర్యనారాయణ శాస్త్రిగారు కూడా [వీరు దివాకర్ల తిరుపతి శాస్త్రిగారి అన్నగారి అల్లుడు— అని జ్ఞాపకం. భాష్య వేదో పాఠం చెప్పుకుంటున్నారు శాస్త్రిగారి వద్ద] మంగళంపల్లికే కూర్చుని రామాయణం విన్నారు. విశ్వనాథవారు వారిని ప్రశ్నించారు, — "ఎలావున్నది, మీ అభిప్రాయ మేమిటి శాస్త్రుల్లుగారూ?" అని కంటనే చెళ్ళపిళ్ళ వారందుకుని "సత్యనారాయణ రామాయణం నాకు వినిపించి, అభిప్రాయం వాణ్ణి అడుగుతున్నావేమిటి?" అన్నారు. అప్పుడు "ఎల్లా వున్నదంటారు, మీ అభిప్రాయం చెప్పండి. ఇవ్వాళ: విశ్వనాథ.

"ఎల్లా ఉండమేముంది, నీ కోరిక నెరవేరింది. నీవు కోరుకున్నట్లుగానే వుంది. నీవేదో అభిప్రాయ పడతూ వుంటూవుంటే, ఆ విధంగానే వుంది" అన్నారు చెళ్ళపిళ్ళ. అది ఏమిటి అని విశ్వనాథ వారడిగితే ఇలా సమాధానం చెప్పారు. "నీవు కృష్ణదేవరాయల అవతారమని అనుకుంటావని ఎవరో అనగా విన్నాను. దానికి తగినట్లుగానే ఆముక్త మాల్యదను పోలివుంది. అన్నారు. సరే అవన్నీ కాస్సేపు అక్కడ పెట్టవెళ్ళు. మళ్ళా ఒకసారి చూస్తాను. నాకు అక్కడక్కడ సందేహాలు కలిగాయి అన్నారు.

ఏమిటా సందేహాలని విశ్వనాథ వారడిగారు.

ఈబ్బమేదో నాకు ఎర్రిత్తం జ్ఞాపకం రాలేదు గాని అల్లా ప్రయోగించవేమి అన్నారు చెళ్ళపిళ్ళ.

అల్లా నేయవలయుననే వేశాను అన్నారు విశ్వనాథ. తెలిసియే ఐచ్ఛికంగా ఆ శబ్దప్రయోగం అల్లానేశాని అదేజ్ఞాపికలో వ్రాయుమన్నారు చెళ్ళపిళ్ళవారు.

అప్పుడు ఒక నిమిషం ఆలోచించి అంటే సరిచేస్తాలెండి అన్నారు విశ్వనాథ.

సమస్యలు త్రప్పకపూర్వమే సారస్యపు శబ్ద ప్రయోగం చేశావు అన్నారు చెళ్ళపిళ్ళ.

భారతంలో కర్ణుని జన్మము పూర్వమే కనిపించుని ప్రయోగించలేదా? అన్నారు విశ్వనాథ సమాధానంగా. కర్ణునిలో పుట్టలేదు కానీ శబ్దం. కన్యకు జన్మించినవాడల్లా కానీ

(మిగతా 6వ పేజీలో)

మహాసభలలో మహాసభలు

'సాయం తాండవ సంభ్రమాయ జటినే సేయం నతి శ్శంభవే'

—చిత్రకారుడు: శ్రీ సి. సుదర్శనము

ప్రాచీన చోళ మండలములో తెలుగుభాష వాడుకలో నుండెనా?

శ్రీ కె. ఎస్. కోదండరామయ్య

ద్రావిడ భాషలలో మాధుర్యానికి, పాక సౌకర్యానికి, పిండుకున్నవానికి పేరుగాంచింది తెలుగుభాష. కర్ణాటకలో ఉత్తరాంధ్ర భాష ఏర్పడి, (వ్రాయలేదే మాట్లాడ బడుతూవచ్చిందో తెలిసి కోవటానికు ఆధారము లుగుపడవు. గాని ఇదియొక ప్రామాణిక సత్యమని ఒక నిజము - ఇతరులు బ్రాహ్మణులందు ఆంధ్రుల వ్రసిద్ధి యున్నదని నమ, ఆకల వి. ప్రియులకు బదులు పేళ్ళపాటి దని చరిత్రకారులు భాష పరిశోధకుల సిద్ధాంతాలని యున్నదని నమ, ఆకాలమునకే తెలుగు భాష్యాన్ని యుండ దనునిగిట్టగా జెప్పవచ్చును.

గాని, ఆంధ్రదేశమును పాలించిన రాజులు ఆయా సమయములందు, సరస్కృతం ప్రాకృతాది భాషలకు ప్రాధాన్యమొసగి, ఆదరించి, వానిని ప్రభుత్వ భాషలుగ నుపయోగించినందు వల్లను, అగ్రజాతులవారు ఉద్యోగ వ్యవహారములందును, శిక్షలు, పరిపాలనలందు నుపయోగించు వానియందు వాటినిపుట్టాడు భాషలగను ఉపయోగించులేదా వచ్చినందును, ఈ భాషలకుగల ప్రాబల్యమును కనుక తట్టుకోలేక అదరువు, పోషణము లేకపోయినందున, తెలుగు భాష పెరిగి పెద్దగాక, కేవలము సాధారణ వ్రజలచే మాట్లాడ బడుతూ, ఎదుగు బొదుగులు లేక ఒక విధంగా అజ్ఞాతవాసం చేస్తూ వచ్చింది.

కాని, కాలం ఒనే మార్పులుగా నుండదు కదా! శాతవాహనాంధ్రసామ్రాజ్యం ఏమరుపు పడిన పిదప, పదకొండు రాజవంశములు ఆంధ్ర దేశమును పాలించినవి. పిదప క్రీ.శ. ఆరవ శతాబ్దిలో విష్ణుకుండినులు, పాలక్యులు పరాజయం కుంద నిష్ణుకుండినులు, తమ అస్థి రెండవ పులకేశి అదరాభి మానమునందు ద్వారా తెలుగు దేశమునే రాజ్యాధి కారమును పరిపాలించి, వేంగిచాళుక్య వంశమునకు మూలపురుషుడయిన విష్ణు తూర్పు చాళుక్యుల అను, మరికొందరు సూచించారు.

పులకేశి సంతతివారు, దక్షిణ పీఠభూమిని పడమటి భాగమును పాలించారు. వేంగి తాళ కళ్యరాజ్య వేర్పడటంతో తెలుగు భాష కొంత గొప్ప కాంతి, తెలుగు జాతికొక పౌరుషము నిలిగింది. రాజాదరణతో తెనుగు భాష, పుష్టిని, సిద్ధించినవనుచు చెప్పుకొని, పరుల తలఎత్తుకొని నిలువజాలరైరి.

పడమటి చాళుక్యులు కన్నడ భాషను అదరించారు. కని, ఆ రాజులు తెలుగువారే. అసలు ఉత్తరదేశమునుండి వచ్చి, చాళుక్యరిత సంతతికి తెలుగనిని, తెలుగు ప్రజ అగ్రకులు మిచ్చిరి. వారు తెలుగువారైనారు. ఇట్టి కథ తోక్త్రియులై సంధ్యనుల కుటుంబములో కొందరు రాష్ట్రోద్యోగముల వదకు కొంటూ పడమటనుండు గుంటూరు, మహారాష్ట్రదేశ లకుపోయి అక్కడ నెలకొనియు టూరు. అలాటి తెనుగు చాళుక్యులు కర్ణాటకానికి పడమటి వారు కుయలు. ఆ ప్రాంతమందు కన్నడభాష కన్నడ ప్రజలే ఎక్కువగా నుండి నందును, దేశ భాషలను అదరించి పరిపాలనమునకు తెచ్చుటకు ఆధ్యక్షులు, మరియు పిక్షకులు వారైనారు. ఆ రాజులు ఆ ప్రాంతపు భాషకు ప్రాధాన్యమొసగి ప్రజలకు ప్రీతిపాత్రులు కకలిరి.

ఇమ్మడి పులకేశి యుపంతాను అలాగే కుమారుడు సోమేశ్వరుడు విక్రమాదిత్యుడు రాజ్యమునకు వచ్చినను అదరుకొనుట కలకాలి, పరాక్రమశాలి. డు, తన తండ్రివిచంచ, తమ భాష భాషిణిగుగు కెక్కి, తమకు సంబంధాలను సాధిం చినవారు అదరించి, తమ భాష కన్నడ భాషనే, రాజ కొన్ని నివర్తనమల భూమిని బ్రాహ్మణుల కొసగుట యేగాక, వారిలో స్వామి పండితార్థ యనువ ఎవనికుమారుడైన కన్నడశర్మకు ఒకపుట్టెడు "నడ్డ" పొలమును దానమిచ్చినట్లు చెప్పబడినది.

"...కావ్యమ గోత్రస్య ఈశ్వరపండితస్య పౌత్రాయ, స్వామి పండితస్య పుత్రాయ, కన్నడశర్మణ వేదాన్త్ర గ్రామ గంగ మహాదేవ విజ్ఞప్తినయాన సంధాన్ని వర్తన పరిమాణం నిమిత్తం, ఖండుగ పడ్డ సీతాల ఉత్పన్నం...

(". "a field in the village of chedulli, measuring fifty Nivarthanas by the royal measure, together with a Khanduga of paddy (vadlu), was given by us, at the request of Gangamahadevi to Kanhasarman, the son of Swamichanda Sarman and grand son of Iswara shadangavid of Kapyagotra." vide. page 105).

ఇట్లు సంస్కృత భాషా పండితులు, ఈ శాసనమునందు ఒకటైనుగుపడదు. ఉపయోగించి ఉండుటకు గమనించ వలసిన విషయము. శాసనమునందు వేయుటకు వాడుకున్నదే తెలుగు. పిలిచుటకు, భాషను ఆదరించు కుండిన రాజు, విదేశీయుండైన చోటు, దానమునుగా బడిన స్థలము, తమిళ భాషకు సంబంధమునకెన్నో బడుటకు మండలము. దానమును గ్రహించిన వారికెక్కడు నివసించు కుండిన వారు. కాని శాసనమందు, "నడ్డ" అను పదము ఉండ స్థలమును, అర్థమును తెలియుటకు, కన్నడ పదమో, లేక తమిళ పదమో యనునదియు గింద వలసి యుండును. తెలుగు పదమునకు యోగించిన పక్షమున వారికి తెలుగు భోధ చ్చును. కాన, ఆరాజు అట్లచేయక, చక్కని తెలుగు పదము వే చెప్పియ వ్వాడు., దీనిని బట్టి ఆలోచించిన పక్షమున, ఆకాలమందు అచ్చట సంతతిగా తెనుగుభాష వాడుకలో నుండెనని యు, సందేహలు: వారు, ఆధిపత్య సంబంధము అత్యధికమైనదిగా రీతినిరు. చెప్పవలసిన్నది. అట్లు చెప్పుటయే సమంజసము నూడ. మహారాజుకు తెనుగు ఇంటిభాష., (సత్యిన్) తలకు అది అర్థమగును., శాసన

[మిగతా 6వ పేజీలో]

ఆంధ్ర గీతి

శ్రీ సోమంచి సూర్యనారాయణశర్మ

కూరిమి భారత సంతతి
క్షుధాతనుః పథజ్యోతి,
అన్నదాత్వ యశోవేత,
ఆంధ్రదేశమాత నాది !

అప్పు సప్పు కోర్చియేని,
అలిది దేవతార్చలోని,
అయుర్దాయమ్ము నీతి
ఆంధ్రజాతి, అది నాది !

అష్టదిగ్గజాలం కృత
శిష్టసభాపరివేష్టిత
అనుక్త.... ప్రబంధపిత,
అనుదిను సోదరుడు, నాకు !

కమ్మతావుంటే జల్ల,
కల్పవల్లి, కైతమొల్ల,
ముద్దుచెల్లలనే ప్రేమ
ముద్రా భద్రుడను నేను !

మహాయాన కవిత బౌద్ధ
మహీజ శాఖ ప్రసిద్ధ
మహాదాశయ నాగార్జున
సహోదరుడ, సహో! నేను!

వీరశివాజీ స్వధర్మ
సారోత్తేజన క్రియా
గుణసంపూర్ణ, రామదాసుడు,
కులగురు శేఖరుడు, నాకు!

నయాస్థాను, జయవిధాను,
రయానూను, హూణుబ్రోను,
టోపీతియించిన మేల్
తీపి తెలుగు తేటు, నాది !

నవశిరీష మృదుగీతుల,
నాల్గుకోట్ల హృదయనవుల;
ముక్కారుల సస్యంతాల
ముగురు రాజసికము లిచట !

ఢిల్లీ సుల్తాను గుండె
'జిల్లు' తెగిసి త్రిశూలి,
రసగంగాధరులో, అ
క్రమము, జంచి కొన్నాను !

పురోగామి కవితారుణి,
సరోజినీ వీరనారి,
కూడలి ప్రాపృతమాల,
కోడలు, మా తెలుగంటికి !

తెల్లదొరల్ దొరల, ప్రక్క
బల్లమై, విహరించిన,
అల్లూరి శ్రీరాముడు, మా
అల్లారుముద్దు తమ్ముడు !

జాతియ పతాక రూపు
చాతురినై, తీర్చియిడిన
పింగళి వెంకయ్యగారు,
పెద్దయున్నగారు మాకు !

ఒట్టిడి, కేంద్ర ప్రభుతను,
అట్టుడికించిన యశసిగ,
పొట్టి రామలేజస్వికి,
నట్టనుము గట్టెదము సదా !

"ఆంధ్రరత్న" కట్టమంచి!",
"ఎట్టాభి", "ప్రకాశమా",
ఫాయా, సూర్యాలోకపు
వైయక్తిక సూక్తికములు !

అనాథగణ ఉద్ధర్తలు
అర్య సంఘ సంస్కర్తలు,
"కందుకూరి", "రఘుపతి" మా
కరవాలంబను, తెలుగా?

నన్నయ్యా, విశ్వనాథ
తిక్కన్నా, గురజాడా,
నాడూ, నేడూ, తెల్గు అ
వీడరాని వెల్గు రే.

విశ్వమతి, పరిశోధక వేదాంతి,
వేదాంతి, వైద్య పతి,
యల్లాప్రగడ దలవ,
హల్లోహలనో, మా యెద !

మా భారత తత్త్వనేత్త,
ప్రాపంచిక మహాపక్త,
రాధాకృష్ణుడు మదాంధ్ర
రక్తనుధీ పారుడే !

దేవుడు లేడు?

శ్రీ కె. కొండలరావు

దేవుడు లేడు.

మంచిది.

అని మేము ఋజువుచేశాం. సకారణంగా, సయుక్తికంగా.

తాలా గొప్పవని చేశావు. అయితే ఆ దేవుడు లేడని ఋజువు చేశావు?

ఏ దేవుడేమిటి?

అవును. ఒహో! ఇంతమాత్రం కూడా తెలియకుండానే నీవు ఋజువు చేశావా? ఏ దేవుడోకూడా తెలియకుండానే నీవు ఋజువుచేశావే!

దేవుళ్లలోకూడా రకాలున్నవా?

శేషాయి? ఇదేనా నీకు తెలిసింది? నీదేవుడు లేడని ఋజువుచేశావా? నా దేవుడు లేడని ఋజువుచేశావా? కిరస్తానీవాండ్ల దేవుడు లేడని ఋజువుచేశావా? తురకవాండ్ల దేవుడు లేడని ఋజువుచేశావా? ఇంకా సాయిబాబా దేవుడు, హారవాత దేవుడు— ఇంకా, యింకా— యింకా—ఇంతమంది దేవుళ్లలో నీ దేవుడు లేడని ఋజువుచేశావు?

వీండ్లందరూ దేవుడి అవతారాలు.

కొంపతీశావు. నాతో అంటే అన్నావు కాని యీమాటా పెద్దగా అనకు నీకేక పట్టుకొంటారు. ఏదేవుడి అవతారాలు? సాయిబాబా దేవుడు. హారవాతదేవుడు తురకదేవుడి అవతారాలన్నా, కిరస్తానీ దేవుడి అవతారాలన్నా చాలా యిబ్బంది. పైగా నీవు చాలా తెలివిగలవాడి లాగా ఉన్నావే! ఏ దేవుడో తేల్చుకోకుండానే సకారణంగా, సయుక్తికంగా దేవుడులేడని ఋజువుచేశావే?

దేవుడంతా ఒకడే —

దేవుడంతా అంటున్నావు. దేవుడు ముక్కలు ముక్కలుగా ఉన్నాడా ఏమిటి? ఇంత, యింత అంటూ అంతా అనడానికి.

అదికాదు అందరి దేవుడూ ఒకడే.

ఇది నీ మతమనా? నామతమనా? నామతం మాత్రం అదికాదు. నాదేవుడు తురకల దేవుడు కాడు. క్రిస్టియిన్ల దేవుడు కాడు. సాయిబాబా దేవుడు కాడు. హారవాత దేవుడు కాడు. నీదేవి దేవుడు కాడు. పైగా అందరి దేవుడూ ఒకడేనని చెబుతూ దేవుడు లేడంటున్నావు. నీకేమన్నా పిచ్చెక్కిందా?

అయితే అందరి దేవుడూ ఒకడు కాడా?

మనస్మాటికీ కాదు. ఎన్నిసార్లు చెప్పినా అర్థం చేసుకోలేనివాడివి దేవుడు లేడని యెట్లా ఋజువు చేశావయ్యా? వైష్ణవుల దేవుడు సంగమామాలు పెట్టుకొంటే, శైవుల దేవుడు విభూతి పులుముకుంటాడు. ఒకాయన పక్షి యెక్కితే, యింకొకాయన తొడ్డెక్కుతాడు. వీండ్లింతకాలం నుండి కనీసలు పట్టుకుంటుంటే తేలలేదు. నీవు వీడినీ, వాడినీ యింకా వీండ్లతోపాటు తురకదేవుడు, కిరస్తానీ దేవుడు, యింకా యిట్లాంటి వాండ్లందరిని పట్టుండా చేసి ఒక క్రొత్త దేవుణ్ణి సృష్టించావే! ఒహో! నీవు ఈ దేవుడు లేడని చెప్పావు — కాదు ఋజువు చేశావుకాబోలు! అట్లాంటి దేవు డున్నాడని చెప్పిన మందమతి ఎవరు? ముందర ఉన్నాడని, తరువాత లేడని చెప్పేవాడివి నీవు నూత్రమే నాకు కనబడుతున్నావు.

దేవుణ్ణి గురించి అంగారు ఏంచెప్పున్నాడు?

సర్వ శక్తిమంతుడు, సర్వజ్ఞుడు, సర్వవ్యాప్తి, సృష్టికర్త అయకర్త, పరాపరాపరా అని అందరూ ఒకటేచెప్పున్నారుకదా!

నీకు చెవుడు కూడా ఉన్నదేం కర్మ! నీకు కొన్ని వినబడవని, కొన్ని వినబడవేం? వీటన్నిటికీ తోడు ఒక్కొక్కడు ఇంకా కొన్ని లక్షణాలు కలపడంలేదా? సంగమామాలవాడు, శంఖ చక్ర గదాధరుడు, సీతాంబరుడు, శేషశాయి, పైకుంటవాసుడు— అని కొంద రంటే, నీలకంఠుడు, నిండుగా జటాజూటుడు, బుజగ భూషణుడు, గౌరీపతి— అని ఇంక కొంద రంటున్నారు. పరాయి తొడుక్కొని జూపిస్తూలో కూర్చున్నాడని ఇంకొక రంటారా నూటుపేసుకొని ఆకాశంలో పైన హెవన్‌లో ఉన్నాడని ఇంకొక్కరంటారు. ఇట్లా భిన్నభిన్నంగా చెప్పడం వీళ్లెట్లా వినబడతేదో నాకు తెలియడంలేదు. ఇదేమి రకమింగు? — అందుకనే నీకు ముందున్న దేవుడు అరుకాళ లేకుండా పోయినాడు.

ఇప్పుడు ఋజువు చేస్తా చెప్పు — కాళ్లు ఉన్నాయా తీసుకో!

అట్లా దారిలోకి రా — అయితే అదివరకే ఋజువు చేశానన్నావే — అది తప్పేనా? ఒప్పుకో ఇంతకు ముందు నేను ఋజువు చేయలేదు, ఇప్పుడు చేస్తానను.

ఇదివరకే చేశాను.

ఏమి అభిమానం — నిజంకూడా ఒప్పుకోలేవు. అయితే యింతమంది దేవుళ్లుంటే దేవుళ్లు లేరని ఋజువుచేశానకుండా దేవుడు లేడని ఋజువు చేశా నంటావేమి? అన్నానేమి? తప్పు కాదా? భాషకూడా రాదన్నపాట — మాట్లాడడం కూడా రాదన్నపాట. నువ్వే పండితుడవు.

దేవుళ్ల తరగతికి ప్రతినిధిగాచేస్తూ దేవుడన్నాను.

మళ్లీ వెనకటి తప్పే —

నీకు తెలియదులే ఇదంతా — కానీ

ఇది చాలా సరళమైన సయుక్తికమైన జవాబు. సరే యేవి చెప్పు నీ కారణాలు?

దేవుడు లేడు — ఎందుకంటే కనబడడు గనుక.

ఒ మహాయుక్తి — ఎవరికీ కనబడడు?

ఎవరికిన్నీ — ఎవడున్నా నేను దేవుణ్ణి చూచానని చెప్పేవాడే లేడు గనుక —

ఏమి రెజనింగు! ఎవరికిన్నీ కనబడలేదని నీకెట్లా తెలుసు? నీవు ప్రతివాడినీ అడిగివచ్చావా? ఎంతమందిని అడిగివచ్చావు? అంతవుల నడిగావా? దోమల నడిగావా? పెద్దపులుల నడిగావా? ఎక్కిమోల నడిగావా? ఎవరి నడిగావు? చూచినవాండ్లు లక్షా తొంభైమంది ఉన్నారు. నేను చూచాను. నీవు నన్నడగలేదే? మా పాలాని లుచ్చి చూచాడు. వాడి నడిగావా? మా రామకృష్ణ పరమహంస చూచాడు. ఆయన్నడిగావా? హారవాతుడితో ఒకే వూళ్లో ఒకే యింట్లో చూడడమేమిటి — శయనానన ఏపారాలల్లో పాల్గొన్న వాండ్లున్నారు. ఇట్లే సాయిబాబాతో కలిసి తిరిగినవాండ్లున్నారు. శ్రీరామచంద్రుణ్ణి రాక్షసులు కపులు అయోధ్యవాసులు అట్లుంచు సీతాలక్ష్మణులైనా చూడలేదం టావా? శ్రీకృష్ణుణ్ణి రుక్మిణీ సత్యభామలైనా చూడలేదంటావా? శివుణ్ణి పార్వతీ విఘ్నేశ్వరులైనా చూడలేదంటావా? క్రీస్తును దొంగ వేసిన వాండ్లైనా చూడలేదంటావా? ఏమిటి ఇదేమి వాదన? నీకు కనబడనివల్ల లేదనేవా? ఆకాశంలో బోలెడు నక్షత్రాలు నీకు కనబడవు. అవి లేవా? సముద్రంలో బోలెడు జంతువులు నీకుకనబడవు. అవిలేవా? ఉత్తరధ్రువము చూచావా? లండను చూచావా? నీవు చూడ, సంతమాత్రాన అవిలేవా? నీ నీవు నీకు కనపడవు. నీవులేవా? నీకండ్లు నీకు కనబడవు. నీకు కండ్లు లేవా?

నాకండ్లను నేను తాకగలను.

కాబట్టే వెనకటి ఆధారము ఎదులుకొన్నట్లేనా? ఏదల్లా కనబడక పోతే అదల్లా లేదని అనవుకదా?

అనను.

అయితే యిప్పుడు ఎట్టి యేదంటావు?

అటు కండ్లకు కనబడదనా, చేతికి తాకదనా అంటే ఉంటుంది.

అయితే నీకు ప్రేగులున్నవా? హృదయముందా? మెదడున్నది? నీవిని నీవుచూచావా, తాకావా? వాసలున్నవయా?

వీటిని మేము అనుమానం పల్ల సాధించాము. ఒక ప్రత్యక్షమే ప్రమాణమని మేము చెప్పడం లేదు.

అనుమానం పల్ల సాధించాల్లా అను మానమే. అనుమానంపల్ల నీవేమి నీవి సాధించలేవు. ఇదా చెప్పు ఎట్లా సాధించావో? ఎవడుందో లేదో ఎట్లా సాధించావో చెప్పు.

ఒకనిని కోసినప్పుడు తలలో మెదడు కనపడ్డది.

వాడు బ్రతకాడా? చచ్చినవాడి తలలో కనపడితే బ్రతికినవాడి తలలో కనబడ్డదని యెట్లా? పైగా ఒకడి తలలో కనబడితే నీతలలోకూడా కనపడుతుందని యెట్లా? ఒకటి తలలో కాదు వేయిమంది తలల్లో కనబడ్డదనుకో. అయినా నీతలలో కనబడలేదు యెక్కడున్నది? నీవు మహాయుడివేనా? నీ లల్లో మెదడు లేదేనా? నీకు హృదయం లేదేనా? నీకు పేగుల్లేవేనా? పైగా ఏమిటి నీవిచ్చి రీజనింగు? వేయిమందికి కాళ్ళు కుంటే నీకు కుంటా? లక్షమందికి కండ్లు గ్రుడ్డి నీకండ్లుగుడ్డా? వేయిమంది నడాంవం ఈటారు. నీవు తిరావలా?

ఒకే జాతికి చెందిన వస్తువులలో ఒకదాని కున్న లక్షణాలు అజాతిలో ప్రతి వ్యక్తికీ ఉంటవి.

కుక్క, నక్క, పిల్లి, యెలుక, మనుష్యుడు— వీండ్లందరివీ జంతువులవ్వాలు. తోక మాదుల్ అన్నారు. మనుష్యునకు కూడా నాలుగు కాళ్ళున్నవా?

తమాదుల్ జాతి లక్షణాలు మనుష్యు

(మిగతా 7వ పేజీలో)

లేడీ నవలిస్టులు

శ్రీమతి కె. రామలక్ష్మి

నవలలు ఎక్కువగా చదివేవాళ్ళే పాఠకులుగా నవలా రచయితలుగా రూపొందుతారు అని ప్రతీతి. సమకాలిక సాహిత్యాన్ని అంచనా వెయ్యడం అన్నది సాహసమైన పని. పాఠకరంగంతల రచనలను పరిశీలించినంత విశిష్టంగా, నిష్పాక్షికంగా, రాగద్వేష అతీతంగా మనతోపాటు వుంటున్న రచయితల రచనలని తేలికగా వేయడంకష్టం — మన విమర్శాత్మక దృష్టిలో పాతవాటిపట్ల ఉన్న భావాలు అనాటి వాటిపట్ల ఉండవు. వాటిలో లేదా ఉండకలపొచ్చు. మనం ఈనాటి వారికి నన్నిహితులుమే కాకుండా, వారితో పాటు జీవిస్తున్న పంథా కూడా అన్నాం. కాలవ్యవస్థ తెచ్చిన మార్పులతోపాటు దానిక్రీడికి లైన కవ్వట్టిష్టురాలను కూడా పంచుకుంటున్నాం. నిజానికి మనం వారి సమకాలికులమే కద!

ఎంత వంచివని చేసినా సమకాలికులు మెచ్చడం అనేది చాలాఅరుదు. ఎంత బాగుంటన్నా ఏదో లోటూ ఒండి తీరలుతుంది. దాన్నే బూతద్దంలోంచి చూసి అందరికీ చెప్పాలని పిస్తుంది. ఈ ఆర్భాటంలో పున్న కాస్త వంచి, సాగనూ పటుమాయం అవుతాయి.

సాహిత్యరంగంలో స్త్రీలు ఏనాడూ అసంఖ్యాకంగా లేనిమాటనిజమేగాని, అసలే లేరనడం సత్యదూరం. కనుపర్తి, యాదవల కనుమూసిన ఇందుమతీదేవి వంటివారు, రకరకాల సాహిత్యవక్తియులలో అభాడు చాలా మందిమగువవలకారులు, ఊహించలేని రంగాలలో ఖుర్రా కమలాదేవి వంటివారు కృషి చేస్తున్నారు. పెద్దతరం మహిళాయణులలో ఎంతో కృషి చేసినా ఎవరూ గట్టిగా చెప్పుకోని రావూరి సుబ్బమ్మగారివంటి ఉత్తమ సాహితీ వేత్తలున్నారు. కాని వీరంతా ఎంతో కాలంగా సాహితీ సందర్శనంలో కలపుమెరుక్కలలాగా ఇండిపోయారు. ఈనాడు ఏ కాలమహిమో చెప్పలేంగాని — స్త్రీలు ప్రత్యేకించి రచయిత్రులు వీరు అంటూ చెప్పబడుతున్నారు. పెరుగని ఒప్పుకోక తప్పదు. జీర్ణంచేసుకోని లహరం విషమించినోట్ల జీర్ణంకాని రచనా ధోరణి కృతకంగా ఉంటుంది. అలా ఎంత రాసినా తెచ్చిపెట్టుకొన్నట్టే ఉంటుందిగాని స్వంతంకాదు. రాజకీయం, సాంఘిక, మత విషయాలను, సమస్యలను తమ నవలలకు ఆధారం చేసుకోక పోవడమే రచయిత్రులదోషం అయితే అదే అందరి ఆరోపణ అయినట్టయితే వాటిజోలికిపోని రచయిత్రులు మెరుగే అవారి.

సమత

కొత్తగా అక్షరాస్యత అబ్బిన వారు, చదవడం అలవాటు చెసుకొన్నవార అపరిపక్వ మనస్కులు, కొడెప్రాయువారాండ్రు అయిన ఎందరెందరో చదివే పత్రికలలో పుస్తకాలలో — సంఘ చైతన్యం పేరిట రాజకీయ నమ్మకాల రుద్దడం, వాతలపేరిట వైషమ్యాలు రెచ్చకొట్టడం, సంఘం పేరిట తిరుగుబాటు ప్రబోధించడం లేక పోవడమే మంచిదని నా నమ్మకం. ఆ విధంగా వాటి జోలికి పోకుండా, సంశోద్ధరణమే మా రచనకు ధ్యేయం అంటూ తుచ్ఛ నివాదాలు లేవ నెత్తకుండా రచనల సాగించే రచయిత్రులే కోరదగినవారు, ప్రోత్సహించదగిన వారు అనాలి. ఒకేవేళ రచనను వానిని ప్రాధాన్యం చేసుకున్నా వాసిరెడ్డి సీతాదేవి 'సమత'లో లాగా నిర్మయంగా సాటిచెప్పాలి. సీతాదేవిది శస్త్రచికిత్సాపద్ధతి. ప్రేమ వ్యామోహం, డోలాయమానంగా ఊగులాడ్డం, చేతకాని చర్యలో దిగడంలాంటి హృదయానికే సంబంధించిన వాటిని సీతాదేవి స్పృశించదు. మనలో మారని సాంఘిక చైతన్యం, రాజకీయచైతన్యం కల రచయిత్రులలో ప్రథమస్థానం నేడు సీతాదేవిదే. ఆ నేరానికే ఆమె కథలు, నవలలు నిరసంగా అర్థత లేకుండా ఉంటున్నాయి అంటుంది పాటకలోకం.

పేక మేడలు

తాను చెప్పదలచుకున్న విషయానికి ప్రాధాన్యం యిచ్చే వస్తువుపై ఏకాగ్రచిత్తంతో కత్తిమీదసాము చేయించ గల ఏకైక రచయిత్రి మువ్వలశంగనాయకమ్మ. ఈమె ధార్మిక కోపంచూస్తే పాటకులు బెదరిపోవాలి. 'చీ యిలాంటి మనుషు లుంటారా?' అన్న ప్రశ్నతో చదవడం ప్రారంభించి 'ఇలాంటి వాళ్లే ఉంటారనిపిస్తూ' అనే నమ్మకంతో ముగించేటంతవట్టుగా రాయకలరు. ఆమె 'పేకమేడలు' నాణానికి ఒకవైపే అనితెలిసి పూర్తిగా ఏకపక్షవాదం అని ఒప్పుకునకూడా పాటకలోకం ఆదరించినది ఏకగ్రీవంగా కొనియాడారు. ఆ గమ్మత్తు ఆమెచెప్పేపద్ధతిలో ఉంది. వాడిన భాషలో ఉంది. పాత్రలకు ప్రాణప్రతిష్టచేసి వాటి వాతావరణంలో సజీవంగ కదిలేలా చేయుకలస్పర్శి ఆమె. ఎంతో స్వేచ్ఛగా మసలుతూన్నట్టు కన్పిస్తే ఆమె పాత్రలు పరిధి దాటవు. కల్పాలు ఎప్పుడూ రచయిత్రి చేతిలోనే ఉంటాయి. కట్టేసిన ఆ పాత్రలస్వేచ్ఛ కోసం ఆమె పదిలేతాడు పొడుగే అయినా అవి ఒదిగే ఉంటాయి. ఇందుకు విదర్శన కావలిస్తే 'రచయిత్రి' నవల చదవండి. రంగనాయకమ్మది ఉపదేశాత్మక దృష్టి. అందుకు నవల నామె ఒక సాధనంగా, వాహికగా ఎన్నుకుంటుంది. తన నాయకులలో తాదాత్మ్యం పొందుతుంది. కాల్పనిక రచన కూడా బోధన ఒకమార్గంగా భావించే యామె మానవ బలహీనతలను, ప్రవర్తనను సునిశిత దృష్టితో చూసే యామె రచన— ఆవేశం కర్గిస్తుంది. కాని ఆచరణలో ఎంత వరకు? అన్నప్రశ్న వెంటనే తలెత్తుతుంది.

చక్రభ్రమణం

సాంఘిక సుగుణాలపొట్ట కోడూరి కౌసల్య. ఆమె రచన చూసినా ఆడవారిలో ఒదిగి అణిగిమణిగి ఆమెలో పిందెలాగా ఉండాలి అనిపిస్తుంది. ఆమెకు రచయిత్రిగా తొలుత స్థానంసంపాదించిపెట్టినవనల చక్రభ్రమణం. దాని పునర్విజయంతో కౌసల్య రచనలను పడ్డ అమ్మాయిలు ముక్కుమీదుగా రచన సాగించ ఊపిరిక్తి, ఉబ్బరికి, తన్న వీరు కూర్చుని నుంచి కుర్చీలవైన రచనలు చేయుగలరు. పత్రికలలో ప్రచురణార్థంగా అందరినీ ఆకర్షించే ప్రాధ్యమ వైన శైలిలో పెద్దకథలు వ్రాయుకల్గడమే మార్చి నవలలు రాసింది. 'పిటలో పింతేకు' అంటూనే వేంచంద్రిగా పదిని పాటకులామెకు ఎంతో మన్నన తెచ్చిపెట్టారు. రంగనాయకమ్మ లాగా యామెకు అవేశంలేదు. అంతా సాపీగా కన్నీటి కష్టాలధారగా కథ సాగిపోతుంది. పటేల్ల పాదయాలను కరిగించి వేస్తుంది. 'చేసుకున్నవారికి చేసుకున్నంత' అన్న దోరణిలో సాగిపోతాయి యామె నవలలు.

సెక్రటరీ

ఆంధ్రుల ఆరాధ్యదైవం వేంకటేశ్వరుడు. ఆంధ్రుల ఆరాధ్యహీరోలు మంచి కళ్లు. ఆంధ్రుల ఆరాధ్య రచయిత్రి రుద్రవ పూడి సులోచనారాణి. ఈమె నవలలనుండి యామెతత్వం గ్రహించడం బహుకష్టం. ఈమె హీరో అంతా మగవాడికి మొనగాళ్లే. వాయికలు అందమైన చిలిపియైన నిస్సహాయులు అయిన అబలలు అందుకు పిరికితనమగవాడికి మొనగాడికీతగ్గ హీరోకి వాయికలు కాతగ్గవాళ్లే. సాహసగాథను రొమాన్సులో మేళవించి పటేలను ఆకట్టుకోకుల గ్లామర్ రచయిత్రి సులోచనారాణి ... పిరికితనము దాచిన 'స్టీల్‌హోమ్' వాయికి నిమలని సులోచన 'సెక్రటరీ'లో జయంతి సంకల్పిస్తే పరచక పోవచ్చు! అంతమాత్రంచేత, పెన్నెముక లేకుండా, లోకంపోకడ తెలియకుండా మనలేమైక్తి కాదు సులోచనపాత్ర. కథానికలోనూ, నవలలోనూ కూడా చక్కని సన్నివేశాలతోపాటు వర్ణన వొప్పించి అందరికీ, ముఖ్యంగా రొమాన్సు అంటే ఏమి కోసుకునే తరహావారికి హాయిగా ఉంటుంది సులోచనారాణిశైలి. ఈమె హీరోయిన్సు గమ్మత్తుగా ఉంటారు. ఒకప్పుడు మొగవాణ్ణి తలదన్నుతారు. ఒకొక్కప్పుడు మగవాడికి బానిసలవుతారు. అంతేకాని ఎప్పుడూ మగవానికి సమానంకారు. అదేచిత్రం. సమయాన సమయాలనుబట్టి రచయిత్రి పోషించేసే యీ పాత్రలు అందుకే అందరికీ అంతన్నిహితం అయాయి ఏమో అనిపిస్తుంది.

శ్రీమతి దివ్యదేవుల విశాలాక్షి కొద్ది సంవత్సరాలలోనే ఎక్కువమంచి నవలలను పాటకులకు అందించిన వ్యక్తి. ఈమె రచనలు సర్వజనాకర్షణీయానడం అతిశయోక్తి కాదు. ఎక్కువ కథా సంవిధానం భాష,వర్ణనలూ యామె రచనలలోక్క ప్రత్యేక మైన లాలిత్యాన్ని తెచ్చిపెడతాయి.

ఇల్లిందల సరస్వతీదేవిగారు సాహితీరంగపు పాతకాపే. ఈమధ్య ఈమె పాటకులకు చక్కని నవలలు అందించడం మొచ్చదగినది. అనుభవం కల యీ రచయిత్రికలానికి వస్తువు మెరుగు పడుతుంది.

ఏదో కొత్తదనం, కొత్తపోకడ, కొత్త వస్తువు లేదిదే రచన సాగించని అవందరాయం, సాంసారిక నవలగా పేర్కొన దగిన సాఫీ నవలలు రాసే ఉన్నవ విజయలక్ష్మి అన్నాదాన్ని, అదర్శాన్ని సున్నితంగా నిలిపిరం చేసి నవలలు అల్లాలనే కోరులాడేవి, ఏదో చెప్పాలన్న ఆత్రమేగాని చెప్పేదోరణిలో శ్రద్ధవహించని తురగా జానకీరాణి, పటేలలని పాకచేసి చూద్దామని ఉత్సాహపడేలా, అసరి పక్వమైన అత్యాధునికపోకడలను అని రచనలో వొప్పించదలని సతమతమయ్యే గంటి వెంకటరమణా, అన దోరణి ఏమిటో యింకా తేల్చుకోని పరిమళా సోమేశ్వర్ ... ఇంకా ఎందరెందరో రచయిత్రులు సాహితీరంగాన్ని సుభిక్షం చేస్తున్నారు. ఇవన్నీ శాశ్వతమైన పనే యినవే సాహిత్యమని వారూ అనుకోవడం లేదు. ఎవరికి అనుకోమనడంలేదు. సాహిత్యపు శాశ్వతవిలువని ఇప్పుడేలా నిర్ణయిస్తాం? పచ్చేతరం నిర్ణయించాలి. ఆ తలవాతితరం నిర్ణయించాలి. మనందరి మనమే వాటికి సమాధికట్టడమోసువర్ణాక్షరాలతో రాయించుకోవడమో చేయులేకద!

వస్తువైవిధ్యంలేని రచనలు స్త్రీలు చేస్తున్నారన్నది నిర్వివాదాంశమే. కాని ఇలరులువాసే రచనలలో ఈ వైవిధ్యం ఎంతగా ఉంటూంది? ఎంతగా ఆదరించబడుతూంది? ఎంతగా అమ్ముడు పోతోంది? అనిప్రశ్నించుకుంటే మీకే తెలుస్తుంది.

వస్తువైవిధ్యంలేకపోయినా, శాశ్వతవిలువలు శూన్యాలు అయినా, తాత్కాలికానందం మాత్రమేకల్గించిన నవ్యత విరుద్ధంకాని రచనలకు పరిమితం కావడమే స్త్రీలకు మంచిది. వాస్తవికతకోసం ముసుగుగుద్దుల పరిశోధన చేయడం, వాస్తవికతకోసం పక్కవాణ్ణి తెలకెక్కించడం, వాస్తవికతకోసం తడిగుడ్డతో గొంతులుకోయించడం వాస్తవికతకోసం స్త్రీ పురుష సంబంధాలలో విషమసంవిధాన సంబంధాలు రేకెత్తించడంవంటిఆశ్చర్యాలురచయిత్రులు చేయుకుండా ఉండడమేమంచిది.కనీసం నవలలోనైనా చెడ్డపాత్రమంచిగాపూరితే ఏం ప్రమాదం? కనీసంసాటిమనిషిని మనిషిగాగ్రహిస్తే ఆదర్శాల గాలిమేడలు కడితే ఏంతప్పు?

రచనా వ్యాసంగంతో ఎందరో సోదరీమణులు కృషి చేస్తున్నారు. ఏ లత లాంటి వాళ్లో తప్పించి సంఘంలో పీలికలేనిని, అసత్యతనూ మాత్రమే సృష్టించడానికి పూనుకోకపోవడం ఎంతో ముదావహం! ఆ పనిని చేయుడానికి 'హిమేన్' రచయితలని కొందరు ఉండనే ఉంటారు. నవలలలో సంఘంప్రతిబింబించడం లేదంటూ వాపోతున్నారు? ఏ సంఘాన్ని ప్రతిబింబించమంటారు? ఉన్న సంఘాన్నా? మారాలనుకుంటున్న సంఘాన్నా? మారాలనుకుంటున్న సంఘాన్నా? అని నేను ప్రశ్నిస్తున్నాను.

ఉన్నస్సు :

ప్రత్యేక సంచిక : వెల : 2—00, సంపాదకులు : శ్రీమతి కనుల విశ్వనాథ్, ప్రచురణ : ఐ. వి. ఎస్. అచ్యుతవల్లి, స్త్రీ సమాజము, శ్రీకాకుళం.

పసుంధర :

రచన : భరద్వాజ, వెల : రూ. 2—00 (ప్రచురణ: బాయా పబ్లికేషన్సు, విజయవాడ2

దేవుడు లేడు?

(రేవపేజీ తరువాయి)

లలో కూడా ఉన్నవి. పిల్లలను కని పెంచే జాతిని మామాల్స్ అంటాము. ఈ పెద్దజాతిలో మళ్ళీ ప్రత్యేకంగా వేరు వేరు జాతులుంటవి

అట్లయితే నీవు కూడా మనుష్యజాతిని కావేమో? నీలోక ప్రత్యేకజాతివేమో? నీవు భూలోకం జాతివేమో? నీలల్లో పెద్దదుండ్ల దేవా! ఖుప్పుడేమిస్తే తేలదు కదా! పైగా ప్రత్యేక లక్షణాలన్నీ లేవు కదా! పైగా లేదుకద! ఈ మాత్రం ప్రపంచాన భవంలేని నీవు నాలుగురోజులైనా నమ్మకంగా బ్రతుకలేని నీవు, శాశ్వతమైనట్టి విశ్వాత్మ ధర్మాలెట్లా నీవు అనుసరిస్తావు? పైగా నీవు వాటాట్లాడే ప్రతి మాట ముందు నాకు తెలినినంతవరకు అని కలుపుకోవాలనే. ప్రతి బుద్ధిమంతుడైన పైంటిన్టు ఇది ఒప్పుంకుంటాడే. ఇంక దేవుడునీ పిల్చి కండ్లకు కనబడక పోతే లేదా? ఒక నక్కపిల్ల అన్నదట చిన్న జదివానను జూచి 'ఇంత పెద్దవాన సృష్టి మొదలైనప్పటినుంచి లేదని అట్లా ఉంది నీవుపోవడమ.

అట్లాకాదు దేవుడు సర్వజ్ఞుడు. సర్వశక్తి మంతుడు. సర్వవ్యాప్తి కరుణామయుడు—అని ఇట్లావర్ణిస్తున్నారు. కాబట్టి అయినను ప్రత్యేకంగా నేను వెదకకలసిన పనిలేదు. ఎక్కడబడితే అక్కడనే కనబడాలి. పైగా ఆయన కరుణా సముద్రుడుగనుక అత్యాయీడు పాపం నన్ను చూడకపోవడంవల్ల పీల్చి సిద్ధాంతాల్లో పడుతున్నాడే అని దయదలచి వచ్చి కనబడాలి.

ఆగు — భళుగో నిన్నుగ్రహించడానికనే ఎల్చాడు. ఈ సాలాని బుచ్చిదేవుడు. నీ వెట్లా కాదంటావు? కనబడకపోతే కనబడలేదు కాబట్టి కాదంటావ్? కనబడితే కనబడ్డాడు కాబట్టి కాదంటావు ఇదేవా నీ వాదన?

నీవు సర్వజ్ఞుడు కాదు. సర్వవ్యాపి కాదు సర్వశక్తిమంతుడు కాదు.

సర్వజ్ఞుడు, సర్వశక్తిమంతుడు, సర్వవ్యాపి కాదని నీకెట్లా తెలిసింది? కనబడుతుంటేనే— నీం కనబడుతున్నది? నీకు కనబడితే సిద్ధాంతవా? కొండలు దూరంనుంచి చూస్తే సున్నగా కనబడతవి. అవి సున్నగా ఉన్నవా? వాడి సర్వజ్ఞత్వం నీకు చూపించాలనా? నీవు భక్తితో ఒడ్డుడా నాకు కనబడు. అని నీవనవైనా బాగా లేదు. పెంకెగా దేవుడు లేడని దేవుని పరీక్షించేట్లే దేవుడుమాత్రం పరీక్షించడా? వెనక రామదాసు దేవుడు కనబడాలని పరువులు చేసి చూస్తుంటే బురదలో పొర్లాడిన గేదెగావచ్చా పరువులమీద బడ్డాడట. ఇంతా నీ అధ్యవసాయాన్ని సాలాని బుచ్చిగా వచ్చాడు కాని ప్రసన్నపాతంగా రాలేదు. తన సర్వజ్ఞత్వం నీముందు ప్రదర్శిస్తేకాని దేవుడు దేవుడు కాడ? అయినా అయిన సర్వజ్ఞత్వం నువ్వేనని తెలుసుకుంటావు? పైగా నీకు మామూలు ఖాన్సు నిజ్జనవైనా అర్థంకుంటది. మనిషున్నని కండ్లు కొన్ని నిర్దిష్టపరంగ ధైర్యస్థైర్యగల కొంత ప్రదాశాన్నే చూడగలవు. ప్రతి మంత కెక్కువయినా, తక్కువయినా జాడలెవు. టికట్లో మనకు కనబడని అనేకవస్తువులు పిల్లికి కనబడతవి. దేవుడు తన మహా ప్రకాశంలో నీముందుండవచ్చు. నీయా కండ్లలో నీవాయనను చూడలేకపోవచ్చు. నీకు కనబడలేదు కాబట్టి లేదనడం యేం పెద్ద రీజనింగు?

ఆయన సర్వశక్తిమంతుడు.

ఈపుతాని బుచ్చి సర్వశక్తిమంతుడు కాదని నీవెట్లా బుజువు చేస్తావు?

ఏదీ వాకొక కోటి రూపాయలీయమను.

అమ్మో చాలా ఆశ ఉంటే. ఒక కోటి చాలవా? కొన్ని కోట్లు కావలెనా? అయినా నీకివ్వకపోతే ఆయన సర్వశక్తిమంతుడు కాడా? మేమాయనకు సర్వశక్తిమంతుడని నీ అర్థంలో వాదాడా కూడా నీకు తెలియదు. దేవుని లక్షణాలేవో తెలుసుకోకుండానే దేవుడు లేడని బుజువు చేశావు. మహామహాపాపుడవు. దేవుడు సర్వశక్తిమంతుడంటే తన్ను తాను చంపుకునే శక్తి కూడా ఉందా? తన్ను తాను పుట్టించుకునే శక్తి కూడా ఉందా? ఆశక్తి యేప్పుడూ వ్యక్తమవుతూనే ఉండాలనా? అవ్యక్తంగా తెలియబడకుండ ఉండకూడదా? సర్వశక్తిమంతుడైన నిన్నున్ను దేవతలు ప్రార్థించిన వెంటనే వచ్చి హీరోయిక్పవ రావాలి నరకాలుంటవు చంపకోలు. కొంచం పరీక్ష కూడాని. అంతమాత్రాన సర్వశక్తిమంతుడు కాకపోతే. తనన్ను చేయు యీ బుచ్చిని గురించి, కోటి రూపాయలిస్తాడు. పూరకే పనున్నదేం?

నువ్వు పెంకెగా మాట్లాడుతున్నావు పెక్కి కిస్తా.

వాదించేవాండ్లలో కారణవపాత్రైన జవాబు దేవుడం చేకకాకపోతే తరువాత సంభాషణ నడిచే క్రమమేయంది. నీవు యిప్పుడు అంధకారంలోకి దిగుతున్నావు. ఈసాలాని బుచ్చిదేవుడు కాదని బుజువుచేయలేని దేవుణ్యవు దేవుడు లేడని బుజువు చేస్తావా!.

నో చేయలేనా? దేవుడు సర్వవ్యాపి. పిడి కక్కడ ఉన్నాడు అక్కడలేడు.

అ మహాపాపివింగు! ఇన్నివిల్లు జెప్పినా సయుక్తికంగా మాట్లాడడమే చేతకాదు. అక్కడలేడని సిద్ధాంతవా? లేనట్లు నీకు కనబడుతున్నదా? వాక్యం దిద్దుకో ముందు ఏం? నీకు కనబడ్డదే సిద్ధాంతవా? ఏమోయి తార్కికుడా! ఈ బుచ్చి యిక్కడ బుచ్చి రూపంగాను, తక్కినచోట్ల ఆత్మారూపంగాను శక్తిరూపంగాను ఉన్నాడు. పంచభూతాలు పోర్యేయగా ఉన్నవి — యీకనబడే ఆకారంలాగా పూలు, పండ్లు, ఆకులు, చెట్లు, చేమలు, జంతువులు మొదలైనవిగా కూడా ఉన్నవి. అట్లాగే యీబుచ్చి కూడా ప్రత్యేకంగానూ ఉన్నాడు. అత్మరూపంగా అన్నిట్లోనూ వ్యాపించి ఉన్నాడు. నీకు దేవుడు. కాదని ఎట్లా బుజువు చేస్తావో చెయ్యి.

దేవుడికి రూపంలేదు.

దానిలో పడుతూ గడ్డిపోచను పట్టుకుపోవి మనిషి ఇది తెలిసే నామొరట నాకు కనబడడం లేదు కాబట్టి లేదన్నావు? రూపం లేనిది నీకు కనబడుతుందేం?

కాపుస్సెన్సు కూడా లేదన్నవాటు. సరే, దేవుడికి రూపంలేదని ఎవరు చెప్పారు? రూపం లేనివారు అవతార సెత్తురాదా? ఎత్తితేనైనా రూపంరాదా? పైగా మాదేవుడికి రూపంలేదని మేమను చెప్పలేదే. ఆయన అనంత కల్యాణ గుణ సంపన్నుడు. కోటి మన్మథుడుందర విగ్రహుడన్నామే. అంటు కనే నేను ముందరనే అడిగింది. నీదేవుడు లేడని బుజువు చేశావని? నా దేవుణ్ణి, నా దేవుణ్ణి కాదన్నమాట. దేవుడు ఇట్లా ఉంటాడని మన్నే రోపో కొన్ని లక్షణాలు పెట్టుకొని అదికలవాడు లేడన్నాడన్నమాట. నీదేవుడున్నాడని మేం చెప్పనా? నీవు చెప్పే దేవుడు మనమ్మాటికే లేడు.

కోటి మన్మథ విగ్రహుడు వికారంగా ఉన్నాడేం?

ఆయనే నీ అట్లాంటివాండ్లకు కనబడడానికి నా బుచ్చి విధంగా అవతరిస్తుంటాడు. దుర్మార్గులకు యమునుడుగా తయారవుతాడు. ఘోర పాపులను చేసి పాప ఫలాన్ని తప్పించుకోవడానికి దేవుడు లేడనుకొని తృప్తి పడటానికి వీలులేదు.

నీవంగా దేవుడనేవాడుంటే ప్రపంచంలో యింత అన్యాయం ఉండదు. ఇన్ని భేదాలుండవు. అగ్రజాతులు నిమ్నజాతులు అట్లా పీడింపరు. ధనవంతులు ధనహీనుల నట్లా చూడరు.

వాహవా! దేవుడు లేకపోతేనే యిదానీబాధ? దానికారణం మేం చెప్పాంకదా పూర్వజన్మలో చేసుకున్న పుణ్య పాపాసుసారంగా ఈశ్వరులు అనుభవిస్తారు. దానికేంగాని దేవుడు లేడని బుజువు చేస్తానన్నావు. చేయలేక పోయినావు. యుక్తితో దేవుడు లేడని బుజువు చేయలేవు. అసలు ప్రతిదీ ప్రిడ్డాంతీకరించడానికి మనము ముందు మనకు తెలిసినంతవరకు అని చేర్చాలి. మనకు తెలిసిందెంత? మన అనుభవమెంత? దీనిమీద మనపిద్ధాంతాలా? శాశ్వత సత్యాలా?

నీవు ఎన్నాత్రం దేవుడున్నాడని బుజువు చెయ్యగలవా?

అది నేనే ప్రశ్న. నేను దేవుడు లేడని బుజువు చేస్తానన్నావు. చేయలేక పోయినావు. అంతే వాకు కనబడింది.

స్వీకారం

అహింసా జ్యోతి :

నవ్యకవి కావ్యసముచ్చయము, సంపాదకులు కరుణశ్రీ, 'ధనకుధరర' బి. వి. పాపయశెట్టి రావు, మ్యూజియం : మూడు రూపాయలు, ప్రచురణకర్తలు : ప్రభు అండ్ కో, రవీంద్ర నగర్, గుంటూరు—4.

తేతలి శ్రీ రాజరాజేశ్వరస్వామివారి అలయ దివ్య చరిత్ర :

రచయిత : బంగారు వాకాటుబజారుశ్రీ తేతలి.

ఆంజనేయ రామాయణము :

[బాల అయోధ్య] వెల : మూడు రూపాయలు, [అరణ్య, కిష్కింధ, సుందర] వెల : మూడు రూపాయలు, (యుద్ధకాండ) వెల మూడు రూపాయలు, రచయిత : భళ్ళమరుపు సీతారామాంజనేయులు, ప్రచురణ : డి. వి. ఎస్. పబ్లికేషన్సు, కారంచేడు, [ప్రతులకు] వీరాంధ్ర సాహిత్య యోగాలయము :

సర్వోదయ పక్ష పత్రిక — సంపాదకులు : కె. వేం.పు. అప్పారావు, సంపాదకులు : ఆచార్య వెంకటి సూర్యనారాయణ, ప్రకాశకులు : సర్వోదయ యోగ కార్యాలయం, కొత్తపేట, విజయవాడ.

గ్రహస్థితి

శని మేషంలో, కేతువు, సింహంలో, వక్రీగురువు, తులలో, బుధుడు, మకరంలో, రవి, శుక్ర, రాహువులు, కుంభంలో, కుజుడు మీనంలో, చంద్రుడు, వృషభ, మిథున, కర్కాటక, సింహరాసులలో.

ఈ వారము, వేదుశతగవన్ను, మామా దరలు కొంచెం పెరుగుతవి.

తారాబలం-చంద్రబలం

15—2—1970 మొదలు 21—2—1970 వరకు

మేషం

[అశ్వని, భరణి, కృత్తిక 1 పా.]

ఈ వారము, గురు, బుధ, శుక్ర, రవి, రాహువులు అనుకూలురు. ఇంతకు ముందు కన్న, మీ గ్రహస్థితి బాగున్నది. తలచిన పనులు, ప్రయాణాలు, లాభదాయక మవుతవి. ఉద్యోగవృద్ధిని గురించి చేయు ప్రయత్నములు అనుకూలిస్తవి. వ్యాపారాల్లో వడిదుడుకులు ఏవీ ఉండవు. ఆదాయం బాగా అభివృద్ధిలో ఉంటుంది. సమయ, సందర్భానుసారంగ మీ విధవాలను మలుపుకొనుచూ ముందుకు పోగిపోతుండాలి. అక స్మాత్ ధనలాభ ముంటుంది. శాస్త్ర పరిశోధనలలో ఆసక్తి ఉంటుంది. పండిత వర్గ సమావేశాలు, గౌరవాలు బాగాలభిస్తవి. బంధు మిత్రులతో, సుఖ సంతోషములతో, సుఖంగా కాలక్షేపం చేయుగలరు. స్త్రైక్యలేషన్ లాభిస్తుంది. వ్యవసాయ దార్లకు అర్థిక వసరులు బాగుంటవి. అశ్వనీ నక్షత్ర జాతకులు శివాభిషేకం చేయించుకొనుటవలన ఆరోగ్యాదుల యందు కొంత అభివృద్ధి ఉంటుంది.

వృషభం

[కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.]

ఈ వారము రవి, కుజులు మాత్రం అనుకూలురు. మీరు, ప్రతి విషయాన్ని, నిదానంగా యోచించి, నిర్ణయానికి రావలసి వుంటుంది. ఏదో రూపంలో మీ ఉద్దేశం పెంచే సంఘటనలు జరుగవచ్చు. ఆవేశాలకు లోనుకావద్దు. ముందు వెనుకలు ఆలోచించకుండా మాటలతోగాని, వ్రాతలతోగాని ఎవ్వరికి బద్ధులు కావద్దు. వ్యాపార, ఉద్యోగ, వ్యవహారాలలోమీరూహించిన విధంగా మేలే జరుగుతుంది. గౌరవ, మర్యాదలకు భంగ మేమీరాదు. ప్రయాణాదులయందు ప్రమాదాలకు గురికాకుండా జాగ్రత్త పడాలి. ఆదాయం బాగానే ఉంటుంది. కొంచెం ఖర్చులు మాత్రం తగ్గించుకోండి. స్త్రైక్యలేషన్ సామాన్యము. వ్యవసాయదార్లకు బాగుంటుంది.

మిథునం

[మృగశిర 3, 4 పా. ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.]

ఈ వారము, గురు, బుధ, శుక్ర, శని, కేతువులు అనుకూలురు. గ్రహబలం బాగుంది. బాగా అనుకూలమైనకాలం. జీవిత విధానాలలో ఉద్యోగ, వ్యాపార, వ్యవహారాలలో మంచి ఆసక్తి పెంచుకొని మీ పరిస్థితిని కొంచెం, మెరుగు పరచుకొనుటవలన, లాభమే కల్గుతుంది. భాగస్వాములతో చేయు వ్యాపారాల్లో మంచి లాభాలున్నవి. కళాసాహిత్య రంగాల్లో పాల్గొంటారు. బిరుదులు, గౌరవ సన్మానాలు లభిస్తవి. భూ గృహ లాభములుంటవి. అకస్మాత్ ధనలాభముంటుంది. ఉద్యోగములో ప్రమోషన్లు అధికార్లు అధరాభిమానాలు బాగుంటవి. స్త్రైక్యలేషన్ లాభిస్తుంది. కొరవాలు లభిస్తవి. కుటుంబ, మిత్ర పంతోష వ్యవసాయదార్లకు ఫలసాయం వలన లాభిస్తుంది.

కర్కాటకం

[పునర్వసు 4 పా, పుష్యమి, అశ్లేష]

ఈ వారము, శుక్రుడు, మాత్రం అనుకూలుడు. మధ్య మధ్య, జరిగే అటంకాల వలన, ఆశాభంగాలను మరచిపోతూ ఉండాలి. జరుగవలసిన పనులనుగూర్చి ధైర్యంగా ముందుకుపోవాలి. ప్రయత్నాలు, ప్రయాణాలు శ్రమతోగాని కలసిరావు, ఉద్యోగ, వ్యాపారాల్లో శ్రమతో కొంత ఫలిస్తుంది. కుటుంబ విషయాల్లో సుఖం లోపించదుగాని, మానసిక మైన, సంతృప్తి తక్కువవుతుంది. బంధువులనుగురించి సమస్యలు ఏదో రూపంలో కొంత అశాంతికి కారణమవుతుంటవి. బయట పడకుండా, మిగుల ఒర్పుతో అన్నిటినీ సమర్థించుకొనుచూ నెగ్గుకు రాగలుగుతారు. వ్యవహార రంగాలలో అంత అనుకూలంగాలేదు. కుటుంబ ఖర్చులు అగ్గించుకోండి. ప్రయాణాదులయందు మెళుకువ అవసరం. స్త్రైక్యలేషన్ లాభించదు. వ్యవసాయ దార్లకు, సామాన్యం.

సింహం

[మఘ, పుబ్బ, ఉత్తర 1 పా.]

ఈ వారము బుధుడు మాత్రం అనుకూలుడు. మనస్సు పరిపరి విధాలుగా ఉంటుంది. ఏమీతోచదు. అవసరమైన పనులను, కాదుకొని కూడుతుంటవి. అడుగు ముందుకు సాగదు. గౌరవాలకు లోపంలేదు. ఖర్చులకు, అంతు కనుపించదు. కుటుంబవిషయాల్లో ఒకరివాటు మరొకరికి కలవదు. కాని, మీమాటకు ఎదురుండదు. వృత్తి, వ్యాపార కార్య కలాపాలన్నీ కొంచెం క్రమతో యుధ క్రమంలో సాగిపోతవి. ప్రస్తుతం చెప్పుకోతగ్గ అధిక్యత ఏదీ ఉండదు. ప్రయాణాదులు గురించి తొందర పడకండి. కుటుంబ, ఆరోగ్యాలు బాగున్నట్లు తోచినా నిర్లక్ష్యం పనికిరాదు. అధికార్లు అధరాభిమానాలు పొందండి. స్త్రైక్యలేషన్ లాభించదు. వ్యవసాయ దార్లకు, సామాన్యంగా ఉంటుంది.

కన్య

[ఉత్తర 2, 3, 4 పా., హస్త, చిత్త 1, 2 పా.]

ఈ వారము గురు, రవి, రాహువులు అనుకూలురు. పదిరకాల ఆలోచనలు ఎదురుగుతు నవలలు పనిచేస్తాయి. ఏదో ఒక అస్థిరస్థితి ప్రచురుకొని మీ ప్రయత్నాలు మీరు కోరు సాగించుకుంటూ పోండి. ఉద్యోగంలో,అనుకూలమైనకాలం. ఆదాయాలు బాగా మెప్పులభిస్తుంది. వ్యాపారాల్లో మీ పెట్టుబడులు లాభదాయక మవుతవి. వ్యవహారిక రాజకీయ రంగాల్లో అనుకూలతలభిస్తుంది. పురోభివృద్ధిని గురించి ఆలోచిస్తూ ఉంటారు. క్రమతో కూడిన ప్రయాణాదులండి సమా లాభిస్తవి. అనుకున్న ఫలితాలభిస్తుంటవి. అనుకూలతేవి ఉండవు. ఏమ కార్యక్రమాల్లో పాల్గొంటారు. గౌరవాలు లభిస్తవి. కుటుంబ, మిత్ర సంతోష వ్యవసాయదార్లకు ఫలసాయం వలన లాభిస్తుంది.

తుల

[చిత్త 3, 4పా, స్వాతి, విశాఖ1, 2, 3 పా.]

ఈ వారము బుధ, శుక్ర, కుజ, కేతువులు అనుకూలురు. ఇంతకు ముందుకన్న గ్రహబలం బాగుంది. తలచిన పనులు, ప్రయాణాలు లాభదాయక మవుతవి. ఉద్యోగవృద్ధిని గురించి చేయు ప్రయత్నాలు కొంచెం శ్రమతో అనుకూలించగలవు. వ్యాపారాలలో వడిదుడుకులు రాకుండా జాగ్రత్తపడాలి.